జర్నలిస్ట్
# వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102


4లో

అయోధ్యలో ప్రముఖుల సందడి

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, శుక్రవారం 26-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 126 | పేజీలు : 4 | వెల : 5-00

## శివబాలకృష్ణకు 14 రోజుల రిమాండ్



కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడకు తరలింపు

వివరాలు 2లో

## రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిన ద్రోహం మరచిపోరు

- అమరావతిపేరుతో చంద్రబాబు రియల్ వ్యాపారం
- షర్మిలను కాంగ్రెస్‌లోకి పంపి విమర్శలు చేయిస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి



మిగతా 2లో

## తేజోమయంగా రామ్‌లల్లా విగ్రహం

- అద్భుతం జరిగిందంటున్న శిల్పి
- ప్రాణప్రతిష్టతో విగ్రహంలో మార్పులు
- ఇదంతా ఈశ్వరుడి మాయ అంటున్న అరుణ్ యోగిరాజ్

వివరాలు 2లో



## విధ్వంసం చేసిన తెలంగాణ పునర్నిర్మాణం

# మా లక్ష్యం



- ఆర్థిక దివాళా నుంచి గట్టెక్కించే ప్రయత్నం మాది
- అందుకోసం తాను మేస్త్రీ అవతారం ఎత్తుతా
- జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెలంగాణను తెచ్చారు
- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే
- కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కృషి చేయాలి
- కాంగ్రెస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి25 జర్నలిస్ట్ వార్త, తెలంగాణను పునర్నిర్మించే క్రమంలో తాను మేస్త్రీనేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఆర్థక విధ్వంసం సృష్టించి, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి గత పాలకులు తీసుకుని వచ్చారని మరోమారు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందేనని, కెసిఆర్ పీక పిసికే కార్యక్రమం కాంగ్రెస్ చేపట్టిందని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెల్చుకుని రాహుల్‌ను ప్రధానిని చేయడమే మనముందున్న లక్ష్యమన్నారు. కార్యకర్తల శ్రమవల్లే తెలంగాణ లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బూత్‌స్థాయి కన్వీనర్ల సదస్సులో ఆయన ఆవేశంగా ప్రసంగించారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతోనే కర్ణాటకలో, తెలంగాణలో అధికారంలోకి వచ్చాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు

- మిగతా 2లో పేజిలో



## బెంగాల్ లో ప్రవేశించిన

# రాహుల్ యాత్ర

### చివరి నిముషంలో మారిన రూట్‌మ్యాప్



కోల్‌కతా,జనవరి25 జర్నలిస్ట్ వార్త, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న 'భారత్ జోడో న్యాయయాత్ర' గురువారం అస్సాం నుంచి పశ్చిమబెంగాల్‌లోకి ప్రవేశించింది. అయితే, చివరి నిమిషంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ముందుగా ప్రతిపాదించినట్లు కాకుండా ఉత్తరాది జిల్లాల మీదుగా యాత్రను త్వరగా ముగించి బిహార్ రాష్ట్రంలోకి వెళ్లేలా మార్గాన్ని మార్చారు. వారం రోజుల్లోగా 'న్యాయయాత్ర' మళ్లీ బెంగాల్‌లోకి ప్రవేశిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు అంచనా వేస్తున్నాయి. పార్టీకి మంచి పట్టున్న మాల్దా, ముర్షిదాబాద్ నియోజకవర్గాల్లో తరువాత యాత్ర కొనసాగుతుందని సమాచారం. సీపీఐ(ఎం)తో పాటు ఇండియా కూటమిలోని భాగస్వాములుగా ఉన్న ఇతర పార్టీల నేతలు ఈ యాత్రలో పాల్గొన్నారు. కానీ, తృణమూల్ నాయకులు మాత్రం ఎక్కడా కనిపించలేదు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ ఒంటరిగానే పోటీ చేస్తుందని బుధవారం ఆ పార్టీ అధ్యక్షురాలు, సీఎం మమతా బెనర్జీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే న్యాయయాత్ర మార్గంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. సీట్ల సర్దుబాటుపై తాను ఒక ప్రతిపాదన

- మిగతా 2లో పేజిలో

## కుటుంబాన్ని చీల్చిందే జగన్ అన్న



- అందుకు సాక్ష్యం నేనూ..అమ్మ విజయలక్ష్మి
- వైఎస్ విధానాలకు పాతరేసిన జగన్
- ఒక్క సంఓపమ పథకం కూడా అమలు కావడం లేదు
- నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు..ఉద్యోగాల భర్తీ లేదు
- పోలవరం కట్టకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- బిజెపి గుప్పిట్లో పావుగా మారిన జగన్
- కాకినాడలో ఘాటు విమర్శలు చేసిన పిసిసి చీఫ్ షర్మిల

## మోడీ హామీలను

### పార్లమెంట్‌లో నిలదీస్తాం

- రెండుకోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిన మోడీ
- ఎంపిలను సస్పెండ్ చేస్తూ అప్రజాస్వామిక చర్యలు
- విపక్ష ప్రభుత్వాలకు దర్యాప్తు సంస్థలతో బెదిరింపులు
- ఇలాంటి వాటిపట్ల రేవంత్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బూత్ కమిటీల పని
- బూత్‌కమిటీల భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే





2లో

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి

- మాజీ డిజిపి పేరును ఆమోదించిన గవర్నర్ తమిళసై
- సభ్యుల నియామకంతో ఇక ఉద్యోగాల భర్తీకి చర్యలు

# కుటుంబాన్ని చీల్చిందే జగన్ అన్న

కాకినాడ,జనవరి25 రాష్ట్రాన్ని,తన కుటుంబాన్ని చీల్చింది కాంగ్రెస్ అంటూ... జగన్ అన్న పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని చెల్లి షర్మిల ఎద్దేవా చేశారు. వైఎస్ కుటుంబం చీలింది అంటే చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అంటూ చెప్పుకొచ్చారు. దీనికి సాక్ష్యం దేవుడు, దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ అని వివరించారు. యావత్ కుటుంబం దీనికి సాక్ష్యంగా ఉన్నరని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక వైఎస్ షర్మిల తన మార్క్ చూపిస్తున్నారు. సొంత అన్న అని కూడా చూడకుండా సీఎం జగన్‌ను ఏకిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్, వైసీపీ ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. సీఎం జగన్‌పై ఏపీసీసీ చీఫ్ చేస్తున్న ఆరోపణలు, విమర్శలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా అన్న జగన్‌రెడ్డిపై షర్మిల రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని చీల్చిందని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు జగన్ అన్న. దేవుడే గుణపాఠం చెప్తారట. నిజానికి ఆంధ్ర రాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే కారణం జగన్ అన్నే. ఇవాళ వైఎస్సార్ కుటుంబం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్నే. దీనికి సాక్ష్యం దేవుడు... దీనికి సాక్ష్యం నా తల్లి, వైఎస్సార్ భార్య విజయమ్మ. దీనికి సాక్ష్యం నా యావత్ కుటుంబం. జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే.. 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే.... అధికారంలో వచ్చాకా మంత్రులను చేస్తా అన్నారు. ఇవాళ వాళ్ళలో ఎంత మంది మంత్రులుగా ఉన్నారు? వాళ్ళు రాజీనామాలు చేస్తే అమ్మ, నేను వాళ్ళ కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైసీపీ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలకు పక్కన పెట్టి... ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్న. ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కాదా అని ఆ యాత్ర కూడా చేశా. తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశా. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డా. ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్ధంగా ఏది అడిగితే అది చేశా. గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగా. దేశంలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశా. మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహన్ రెడ్డి

ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నాను. మంచి ముఖ్యమంత్రి అయితే చాలు.. వైఎస్సార్ పేరు, ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్న. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీకి బానిసలుగా మారారు. బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు. అయినా ఏపీలో బీజేపీ రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టాడు. ప్రత్యేక హోదా అడగకుండా బానిస అయ్యారు. 5 ఏళ్లలో ఒక్కరోజు కూడా హోదా అడగలేదు. రాష్ట్రంలో ఇప్పుడు హోదా అన్న అంశమే లేదని అంటూ తనదైన శైలిలో జగన్‌పై షర్మిల విరుచుకుపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ వైఎస్సార్ డ్రీమ్ ప్రాజెక్ట్. అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్సార్ చేశారు. వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రిగా అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత..

.టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశాయి. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చింది. బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం రూ.30 వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. వైఎస్సార్ పనితీరు మీలో కన్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ. వైఎస్సార్ పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఇది రైతు రాజ్యం కాదు.. వైఎస్సార్ సుపరిపాలన అంతకన్నా కాదు. ఉద్యోగాలు లేవు.. నోటిఫికేషన్‌లు ఇవ్వరు. 30 వేల టీచర్ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా నోటిఫికేషన్ లేదు. వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికాడు. ఇప్పుడు జగన్ ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నాడు. ప్రజలకు కనపడరు.. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖర్ రెడ్డి వారసులు . వైఎస్సార్ నష్టపోతున్న కంపెనీలను ప్రభుత్వ పరం చేయించారు. మీరు ఉన్న ఆస్తులను అమ్ముతున్నారు. వైఎస్సార్ పేరును చెడగొట్టింది మీరు.. ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్ళను అందరినీ దూరం చేశారు. వైఎస్సార్ పాలనకు జగన్ అన్న పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యలు చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు సోనియా గాంధీని కలిశా. వాళ్ళు వైఎస్సార్‌పై పెట్టుకున్న ప్రేమ అభిమానాన్ని చూశా. వైఎస్సార్ ఉంటే కాంగ్రెస్‌కు ఈ పరిస్థితి వచ్చేది కాదు అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు. ఇవన్నీ అర్థం చేసుకున్న తర్వాత నేను కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న. నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని.. నన్ను కాంగ్రెస్ ఏపీకి వెళ్ళమంటే పని చేయాలని నిర్ణయించు కున్నా. ఇక్కడ బీజేపీ చేస్తున్న తెర వెనుక రాజకీయాలను తెలుసుకున్న. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి... నేను ఇక్కడ పని చేయాలని అనుకున్న. ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే... 2019 లోనే నిర్ణయం తీసుకున్న. ఈ నిర్ణయంతో నేను టా÷-గ్గ÷ట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమే‘ అంటూ షర్మిల పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల (జా ÷ూరజీసపత్గి÷జీ) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతీయ జనతా పార్టీలో జగన్ కీలుబొమ్మగా మారారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేరు, ఎంపీ లేరు కానీ ఇక్కడ బీజేపీ రాజ్యం ఏలుతోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని పార్టీని బీజేపీ వద్ద జగన్ తాకట్టు పెట్టాడని విరుచుకుపడ్డారు.

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి

హైదరాబాద్,జనవరి25 తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. మహేందర్ రెడ్డి నియమాకాన్ని గవర్నర్ తమిళిసై ఆమోదించారు. నిబద్ధత కలిగిన అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. తన సర్వీసులో ఎక్కడా మచ్చలేకుండా అంచెలంచెలుగా ఆయన డిజిపిస్థాయికి ఎదిగారు. అంతకుముందు టిపిఎస్సీ పదవిలో జనార్ధన్ రెడ్డి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన పదవికి రాజీనామా చేశారు. జనార్ధన్ రెడ్డి హయాంలోనే పేపర్లు లీక్ కావటం.. పరీక్షలు వాయిదా పడటం జరిగింది. ఈ క్రమంలోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్‌ను ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. కొత్త కమిషన్ చైర్మన్ పదవికి చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. సమర్థత, భద్రత, విశ్వసనీయత అంశాలను పరిగణలోకి తీసుకుని చైర్మన్ పోస్టుకు మహేందర్‌రెడ్డి పేరును కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేసింది. ప్రభుత్వ సిఫార్సును గవర్నర్ తమిళిసై ఆమోదిండమంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు.కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా ఛైర్మన్ పదవి కోసం 50 మంది సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిని ప్రతిపాదిస్తూ గవర్నర్ తమిళిసైకు ఫైల్ పంపారు. ఈ నిర్ణయానికి గవర్నర్ ఆమోదం తెలపడంతో టీఎస్ పీఎస్సీ నూతన ఛైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం ఖరారైంది. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. మళ్లీ మళ్లీ పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## విధ్వంసం చేసిన తెలంగాణ పునర్నిర్మాణం మా లక్ష్యం






చేస్తామని చెప్పాం. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాలేదు.. హామీలు అమలు ఎక్కడ అని భారాస నేతలు అడుగుతున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో మరో రెండు హామీలు అమలు చేస్తాం. ఫిబ్రవరి ఆఖరు వరకు రైతు భరోసా నగదు అందిస్తాం. భారాస ఇచ్చిన హామీలు అమలు చేశారా అని అంటూనే.. పదేళ్లలో కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దాలి. కొందరు నన్ను మేస్త్రి అని విమర్శిస్తున్నారు. అవును.. తెలంగాణను పునర్‌నిర్మించే మేస్త్రీనేనని అన్నారు. అవినీతిపరులు, కోటీశ్వరులను కేసీఆర్ రాజ్యసభకు పంపించారు. బలహీన వర్గాల బిడ్డలు మందు శామ్యూల్, వెద్మ బొజ్జుకి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చి గెలిపించింది. రైతు బిడ్డనైన నేను కాంగ్రెస్‌లో సీఎం అయ్యాను. కాంగ్రెస్ పార్టీలో అందరికీ అవకాశాలు ఉంటాయి. లోక్‌సభ ఎన్నికలు అత్యంత కీలకం. భారాసను మొన్న ఎన్నికల్లో ఓడించాం.. పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొడదాం. పులి వస్తుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. పులి వస్తే బోనులో పెట్టి బొందపెడతాం. మోదీ, కేసీఆర్ వేరువేరు కాదు. అభ్యర్థులను మారిస్తే గెలిచే వాళ్లమని భారాస నేతలు అంటున్నారు.

## రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిన ద్రోహం మరచిపోరు

విశాఖపట్నం,జనవరి25 మాపై నిందలు వేసే ముందు షర్మిల ఒక్కసారి ఆలోచించుకోవాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు . అలాగే, చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబాల మధ్య చిచ్చు పెడతారని సీరియస్ కామెంట్స్ చేశారు. సుబ్బారెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మాకు ఏ పార్టీతో పొత్తు ఉండదు. ఒంటరిగానే పోటీ చేస్తాం. చంద్రబాబులా బీజేపీతో లాలూచీ పడాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు. రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని ప్రజలు మర్చిపోరు. ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. ప్రత్యేక హోదా రాకపోవడానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణం అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. విశాఖ రాజధాని కాకుండగా కేసులు వేసింది కూడా చంద్రబాబే. చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబాల మధ్య చిచ్చు పెడతారు. పదవి కోసం ఎన్టీఆర్ కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెట్టారు. ఇప్పుడు షర్మిలను చంద్రబాబే కాంగ్రెస్‌లోకి పంపారు. వైఎస్సార్ కుటుంబాన్ని కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టింది. మాపై నిందలు వేసే ముందు షర్మిల ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఇదే సమయంలో ఎన్నికలకు సమాయత్తమవ్వాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ, ఐదు ఎంపీ స్థానాలను గెలిపించుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర నుంచి అధిక స్థానాలు గెలిచే ప్రయత్నం చేయాలన్నారు. పదవుల్లో ఉన్న నేతలు, కార్యకర్తలు యాక్టివ్‌గా పనిచేయాలన్నారు. తరగపువలస సమీపంలో జరిగే వైఎస్సార్‌సీపీ సభను మనం విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంకేతం పంపే విధంగా సభ ఉండాలన్నారు.

## బెంగాల్ లో ప్రవేశించిన రాహుల్ యాత్ర

(మొదటి పేజీ (తరువాయి)

చేశానని, కాంగ్రెస్ దానిని తోసిపుచ్చిందని, దీంతో సొంతంగానే పోటీకి దిగాలని నిర్ణయించుకున్నామని మమత మీడియాకు వెల్లడించారు. సీట్లపై రెండు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయన్న వార్తల్ని తోసిపుచ్చారు. ఈ అంశంపై కాంగ్రెస్‌లో ఏ ఒక్కరితోనూ తాను మాట్లాడలేదని స్పష్టంచేశారు. ఇకపై రాష్ట్రంలో ఆ పార్టీతో ఎలాంటి సంబంధం ఉండబోదన్నారు. జాతీయస్థాయిలో సంబంధాల పైనా పునరాలోచిస్తానని తెలిపారు. విపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి భాజపాను ఎదుర్కోవాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను దీదీ వ్యాఖ్యలు తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేశాయి. ఆమ్‌ఆద్మీ కూడా పంజాబ్‌లో మొత్తం 13 లోక్‌సభ స్థానాల్లో బరిలోకి దిగుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్‌మాన్



వెల్లడించారు. పంజాబ్ సహా హరియాణా, దిల్లీ, గోవా, గుజరాత్‌లలో సీట్ల సర్దుబాటుపై చర్చల్లో ప్రతిష్టంభన వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీతోనూ కాంగ్రెస్‌కు సరిగా పొసగడం లేదు. మహారాష్ట్రలో సీట్ల సర్దుబాటుపై ఆ రెండు పార్టీల మధ్య నెలకొన్న అనిశ్చితి ఇంకా తొలగిపోలేదు.

## మోడీ హామీలను పార్లమెంట్‌లో నిలదీస్తాం

హైదరాబాద్,జనవరి25: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన అన్ని హామీలపై ప్రశ్నిస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. గతంలో మోదీ గ్యారంటీ అని పత్రికలలో ప్రకటనలు ఇచ్చారు.. మరి రెండు కోట్ల ఉద్యోగాల గ్యారంటీ ఏమైంది... నల్లధనం వెనక్కు తెప్పిస్తాం అన్నాడు ఏమైందని ప్రశ్నించారు. దేశంలో ఏ ఒక్కరికీ పనులు లేకుండా మోదీ చేశారని ధ్వజమెత్తారు. పని లేకపోతే ప్రజలకు ఉపాధి ఎలా..? వారి కడుపు ఎలా నిండుతది అని ప్రశ్నించారు. మోదీ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నాం అంటూ బలహీన పరుస్తున్నాడని మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో సమస్యలపై మాట్లాడితే ఎంపీలను సస్పెండ్ చేస్తారని మండిపడ్డారు. గురువారం నాడు ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ బూత్ లెవల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ... మొన్న పార్లమెంట్‌లో 146 ఎంపీలను సస్పెండ్ చేశారన్నారు. మోదీ పదేళ్లుగా అన్ని సంస్థలను నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ కుట్రలను బహిర్గతం చేయాలన్నారు. మొన్న మోదీ అయోధ్యలో ఒక్కరే గర్భ గుడిలో పూజలు చేశారని.. అద్వానీ, మనోహర్ జోషిలను ఎందుకు లోపలికి రానివ్వలేదని ప్రశ్నించారు. దేశంలో దేవుడు ప్రతి ఇంట్లో ఉన్నాడు.. కానీ దేవుడు తమ దగ్గరే ఉన్నట్టు మోదీ ప్రచారం



చేసుకుంటున్నాడని దుయ్యట్టారు. ఆకలి అయినవాడికి అన్నం పెట్టాలని.. ఉపాధి లేని వారికి ఉద్యోగం ఇవ్వాలని.. కానీ మోదీ ఎన్నికల రాజకీయాలు, ప్రచారంతోనే కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో మోదీ ప్రచారం చేసుకుంటున్నాడని మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని.. బూత్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పనిచేయాలని సలహాలు ఇచ్చారు. వారు చేసిన కృషి ఫలితంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇచ్చామని.. అప్పుడే రెండు గ్యారంటీలు అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో యువత ఉందని.. వారికి ఉపాధి లేదన్నారు. రాహుల్ మణిపూర్ నుంచి భారత్ న్యాయ యాత్ర ప్రారంభించారని.. దిగ్విజయంగా సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలంతా బాగుండాలని రాహుల్ యాత్ర చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ యువత, మహిళ, దళిత, గిరిజన ప్రజల కోసం కష్ట పడుతున్నారని వివరించారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ కష్టపడి, రాహుల్ గాంధీ కృషి వల్ల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ మీరంతా కష్టపడి ఎలాంటి ఫలితాలు తెచ్చారో దేశంలో కూడా అలాంటి ఫలితాలను తేవాలని ఆకాక్షించారు. ఇక్కడ ప్రభుత్వ పనితీరు, రేవంత్ రెడ్డి పనితీరు ఆదర్శంగా ఉందని అభినందించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడ ప్రభుత్వాలు పడగొట్టేందుకు కుయుక్తులు పన్నుతారని మల్లికార్జున్ ఖర్గే హెచ్చరించారు. తెలంగాణలో గతంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు లేదని.. చాలా పటిష్టమైన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోదీ, షాలు ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి దాడులు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## తేజోమయంగా రామ్‌లల్లా విగ్రహం

బెంగళూరు,జనవరి25: ప్రాణప్రతిష్టతో రామ్‌లల్లా విగ్రహంలో తేజోమూర్తి ఆవిర్భవించాడని, రాముడి రూపంలో అద్భుతమైన ప్రకాశం కనిపిస్తోందని ప్రముఖ శిల్పి అరుణ్ యోగిరాజ్ అన్నారు. ఇది తాను మలచిన శిల్పంలా లేదని, రాముడే స్వయంగా ఆ విగ్రహంలో ప్రవేశించారని అన్నారు. ఈ శిల్పంలో ఇప్పుడు ప్రాణం కనిపిస్తోందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాజాగా అయోధ్యలోని రామమందిరంలో ప్రతిష్ఠించిన రామ్‌లల్లా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఆయన మీడియాతో పంచుకున్నారు. తాను రూపొందిస్తున్న సమయంలో రాముడి విగ్రహం ఒక రకంగానూ, ప్రతిష్ఠాపన తర్వాత మరో రకంగానూ కనిపించిందని పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠ తర్వాత శ్రీరాముడు మరో రూపాన్ని సంతరించుకున్నాడని తెలిపారు. తాను ఏ రామ్‌లల్లాను అయితే ఏడు నెలల పాటు రూపొందించానో, ప్రతిష్ఠాపన తర్వాత అదే రామ్‌లల్లాను గుర్తించలేకపోయానని చెప్పారు. గర్భగుడిలోకి అడుగుపెట్టగానే రామ్‌లల్లాలో చాలా మార్పులు వచ్చాయని, ఆ విగ్రహంలోని ప్రకాశం మరోలా ఉందని చెప్పుకొచ్చారు. రామమందిరంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించిన తర్వాత రాముడు తేజోవంతుడిగా మారిపోయాడు.

రాముడి విగ్రహాన్ని నిర్మిస్తున్నప్పుడు నాకు ఒక రకంగానూ, ప్రాణప్రతిష్ఠ తర్వాత మరో రకంగానూ కనిపించాడు. ఇది చూసి నేను సంభ్రమాశ్చర్యాలకు గురయ్యాను. ఇది నా పని కాదని నేను భావించాను. ఇది ఆ ఈశ్వరుడి చమత్కారమని అనినారు. కానీ.. ఇది నిజంగా అద్భుతం అని అరుణ్ యోగిరాజ్ పేర్కొన్నారు.

## శివబాలకృష్ణకు 14 రోజుల రిమాండ్

హైదరాబాద్,జనవరి25

హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ కోర్టులో అధికారులు హాజరు పర్చారు. కాగా.. ఆయనకు కోర్టు 14రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఫిబ్రవరి 8వరకు రిమాండ్ ఉండనుంది. పోలీసులు ఆయన్ను చంచల్ గూడా జైలుకు తరలించారు. బాలకృష్ణ ఇంటితో పాటు 16 ప్రదేశాల్లో సోదాలు చేశామని ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితుడు బాలకృష్ణపై 13 (1) (శి), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. బాలకృష్ణ ఇంటితో పాటు, బంధువులు, సహచరుల ఇళ్లల్లో సోదాలు చేశామని పేర్కొన్నారు. బాలకృష్ణ ఇంట్లో రూ.99.60 లక్షలు నగదు సీజ్ చేశామని స్పష్టం చేశారు. 1988 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశామని తెలిపారు. 6 కేజీల సిల్వర్ స?వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రూ.8.26 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సీజ్ చేసిన ఆస్తుల విలువ మార్కెట్ వ్యాల్యూ లో ఇంకా ఎక్కువ ఉంటుందని అన్నారు. మిగిలిన బీనామీలపై విచారణ చేయాల్సి ఉందని తెలిపారు. ఏసీబీ అరెస్టుతో హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. పుప్పాలగూడ సర్వేనెంబర్ 447లో కోర్టు పరిధిలోని వివాదస్పద భూములకు అనుమతులు ఇచ్చారని సూర్యప్రకాష్ అనే బాధితుడు తెలిపాడు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు కీలకం

– గ్రామ పంచాయితీ కార్యదర్శి రామారావు



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి రామారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు కీలకమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం

– ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో గురువారం మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలు, సమస్యలపై చర్చించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, కరెంటు సమస్యలు, కుక్కల నివారణ చర్యలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, పెండింగ్ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో అధికారులు పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన నిధులు మంజూరు చేయించి తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అమూల్యమైన సేవలు అందించాలని అధికార్లకు సూచన చేశారు. ప్రజలపై భారంపడే ఏపని చేయొద్దన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వార్డుల సభ్యులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి రిపబ్లిక్ డే ప్రసంగంలో అయోధ్య, కర్పూరి ఠాకూర్ ప్రస్తావన



ఢిల్లీ: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిరం, భారతరత్న పొందిన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ గురించి ప్రస్తావించారు.అయోధ్యలో మహిమాన్వితమైన రామ మందిర ప్రారంభోత్సవాన్ని ముర్ము ప్రశంసించారు. అయోధ్యను భారతదేశ నాగరికత వారసత్వానికి మైలురాయిగా చరిత్రకారులు భావిస్తారని చెప్పారు.

భారతరత్న అవార్డు పొందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు ముర్ము నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడిన కర్పూరి ఠాకూర్ శత జయంతి ఉత్సవాలు ముగిశాయని పేర్కొన్న ముర్ము.. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

### ప్రజాస్వామ్యానికి తల్లి..

భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పాశ్చాత్య ప్రజాస్వామ్య భావన కంటే భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా పురాతనమైనదని చెప్పారు.

భారతదేశం అమృత్‌కాల్ దశలో ఉందని పేర్కొన్న ముర్ము.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశ ప్రజలకు ఉందని పేర్కొన్నారు.

## మల్లికార్జున కార్గే శిక్షణ కార్యక్రమానికి బయలుదేరిన వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హైదరాబాద్ లో మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో బూత్ లెవెల్ కార్యకర్తలు సమావేశానికి గురువారం వర్ధన్నపేట మండల బూత్ లెవెల్ కార్యకర్తలు బయల్దేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి బయలుదేరుతున్నట్లు తెలిపారు. బయల్దేరిన వారిలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మండలానికి చెందిన ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు బయల్దేరారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడాపోటీలు

రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం మైలారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. గురువారం పాఠశాల నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం క్రీడల్లో గెలుపుపొందిన విద్యార్థులకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేయనున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి రావు



పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజు తండ్రి ఉప్పు రాయమల్లు ఇటీవల మృతి చెందారు.

గురువారం సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు బాధిత కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాయమల్లు చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట స్థానికులు తదితరులు ఉన్నారు.

## జీవో నెంబర్ 55 ను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

– మహిళా పోలీసులపై చర్యలు తీసుకోవాలి

– ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్




నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ అధ్వర్యంలో గురు వా రం సమావేశమైనారు. ఈ సంధర్భంగా దేవేందర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించ వద్దని అన్నారు. జీవో నంబర్ 55 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. శాంతియుతంగా డిమాండ్ చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసులు చెయ్ చేసుకోవడం,

దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీపై మహిళా పోలీసులు నిన్న బండిపై ఈడ్చుకొని వెళ్ళడం సరి కాదన్నారు. ఇదేనా రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ ఎద్దేవా చేశారు. ఈడ్చుకెళ్ళిన మహిళా పోలీసులపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జీవో నెంబర్ 55 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి, వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలు సాయి విశాల్, ఉమర్ ఫారుక్, ప్రశాంత్, శ్రీకాంత్, రాహుల్, ప్రణయ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్స్ డే ఓటర్ అవగాహన సదస్సు



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా అధ్యక్షతన చైర్ పర్సన్ ఆంగోతు అరుణ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యన్. రంగయ్య, మున్సిపల్ ఉద్యోగులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క కుటుంబ సభ్యులు



వేములవాడ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రి సీతక్క కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతినెల ఐదవ తేదీలోపు జీతాలు, పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సర్పంచులకు చెల్లించాల్సిన 16 నెలల బిల్లులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు గత సర్కార్ పక్కదారి పట్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సర్పంచ్ ల బిల్లులు చెల్లిస్తే, ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి ఉండేది కాదని అన్నారు. జీతాలు, పింఛన్లు చెల్లించడానికి కూడా అక్కడ ఏమీ లేదన్నారు. ఎక్కడ కూడా ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ నిధులను కట్టడాలకు, తమ స్వంత అవసరాలకు వృధాగా ఖర్చు చేయడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజల సంక్షేమం కోసమే నిధులను వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సర్పంచుల బిల్లులను వెంటనే చెల్లించాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా అసెంబ్లీలో తాము మాట్లాడామని తెలిపారు. అలా మాట్లాడినప్పటికీ సర్పంచ్ లకు ఒక్క రూపాయి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తు చేశారు.

ఈ విషయంపై గులాబీ పార్టీ నేతలు చేస్తున్న రాజకీయం రాష్ట్ర ప్రజలు గమనించాలని మంత్రి సీతక్క కోరారు.

## ఓటు హక్కు సామాన్యుడి వజ్రాయుధం

–తహసిల్దార్ ఎం. శ్రీనివాస్



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఓటుహక్కు ప్రతీ సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదని రాయపర్తి తహశీల్దార్ ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం 14వ, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజా స్వామ్యంలో పాలకులను నిర్ణయించే శక్తి ఓటర్లకే ఉందని అన్నారు. యువకులు, విద్యార్థులు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహసిల్దార్ సూర్య నాయక్, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, అర్ఐ చంద్ర మోహన్, అంగాన్వాడి సూపర్ వైజర్ సత్యవతి, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, ఐత కృష్ణవేణి, గారే కవిత, ఐత విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో సంకల్ప లోపం

**గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా పట్టింపేది**

**మేలు చేయని మోడీ తరహా రాజకీయాలు**



న్యూఢిల్లీ,జనవరి25 మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ఆరేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు.కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్ని ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. ఇటీవల గుజరాత్‌లో చోటుచేసుకున్న పరిణామాల వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు వచ్చింది. అయితే అమాత్యుల విషయంలో మాత్రం అలాంటి అపప్రథ ఉండనే ఉంది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. ఈ నాలుగేళ్లూ అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. గత నాలుగేళ్లుగా తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోదీ జాగ్రత్తగా వ్యవహరించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశ లయ్యాయి. అమిత్‌షా, మోడీ ద్వయం తమ కనుసన్నల్లో పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. తమిళనాడులో పళనిస్వామి ప్రభుత్వాన్ని బుట్టలో వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ తరహా రాజకీయాలనే నడుపుతున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి నియామకం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి ని ప్రభుత్వం నియమించింది. మహేందర్‌రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు.

గతంలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీపై పెద్దఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని నిర్ణయించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించారు. దీంతో ఛైర్మన్, సభ్యుల నియామకాలకు ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం సుమారు 50 మంది దరఖాస్తు చేసుకోగా.. చివరికి మహేందర్‌రెడ్డిని ప్రభుత్వం ఖరారు చేస్తూ దస్త్రాన్ని గవర్నర్‌కు పంపగా.. ఆమె ఆమోదం తెలిపారు.

మహేందర్ రెడ్డి గురించి క్లుప్తంగా..

1986 బ్యాచ్‌కి చెందిన మహేందర్‌రెడ్డి స్వస్థలం ఉమ్మడి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామం. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన ఏకోపాధ్యాయ పాఠశాలలోనే చదువుకున్నారు. రామగుండం ఏఎస్పీగా తొలుత బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత నిజామాబాద్, కర్నూలు ఎస్పీగా పనిచేశారు. ఐదేళ్లపాటు జాతీయ పోలీసు అకాడమీలో బాధ్యతలు నిర్వహించిన ఆయన చంద్రబాబునాయుడు హయంలో ఏర్పాటు చేసిన సైబరాబాద్ కమిషనరేట్‌కు మొదటి కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇక్కడ ఆయన పోలీసుశాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మూడేళ్లపాటు సుదీర్ఘంగా సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేసిన ఆయన ఆ తర్వాత గ్రేహౌండ్స్, పోలీసు కంప్యూటర్స్ విభాగాల్లో విధులు నిర్వహించారు. కీలకమైన నిఘా విభాగాధిపతిగానూ పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులయ్యారు. స్నేహపూర్వక పోలీసింగ్ పేరుతో అనేక ప్రయోగాలు చేయడంతో పాటు పోలీస్ స్టేషన్లను ఆధునికీకరించడంలో విశేష కృషిచేశారు. అనంతరం 2017 నవంబర్‌లో తెలంగాణ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి 2022 డిసెంబర్ వరకు ఆ పదవిలో కొనసాగారు.



## గిరిజన ప్రాంతాల్లో 300 సెల్ టవర్లు ఏర్పాటు

ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాగుతూ..సార్.. మేం గతంలో చాలా ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. మాకు పాడేరు హెడ్ క్వార్టర్‌కు వెళ్ళాల్సి వచ్చేది ప్రతి విషయానికి గతంలో ఫోన్ చేయాలంటే కొండల పైకి ఎక్కాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా మా గ్రామానికే సెల్‌టవర్స్ వేశారు. మాకు సిగ్నల్ కూడా వచ్చింది. మా గ్రామస్తులు అంతా సంతోషంగా ఉన్నారు, మాకు గతంలో సచివాలయం అంటే, కలెక్టర్ అంటే, వలంటీర్ అంటే ఏం తెలీదు, కానీ ఇప్పుడు అందరి గురించి తెలిసింది. జగనన్న మీరు మా బాధలు గమనించి మాకు సాయం చేస్తున్నారు. గతంలో రోడ్లు లేవు, కానీ ఇప్పుడు చక్కటి రోడ్లు వేశారు, మీరు ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు మాకు అందుతున్నాయి, మీరు మా వెంట ఉన్నామన్న భరోసా ఇచ్చి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారు, జగనన్నా మీరు మాకు అన్నీ ఇస్తున్నారు, మేం మీ పథకాల ద్వారా లబ్ధిపొంది మా కాళ్ళపై మేం నిలబడ్డాం, మేమంతా కూడా మళ్ళీ మీరే రావాలని కోరుకుంటున్నాం. గతంలో మీరు పాడేరు వచ్చినప్పుడు చూడాలనుకుని చూడలేకపోయాను, ఇప్పుడు నేరుగా మీతో మాట్లాడే అవకాశం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. థ్యాంక్యూ అన్నా అని అన్నారు. అన్నా, మా గిరిజన గ్రామాలకు ఫోన్ సిగ్నల్ లేదు. 5 కిలోమీటర్లు వెళ్లి ఫోన్ చేయాల్సి వచ్చేది. ఏదైనా ప్రమాదం జరిగినా అంబులెన్స్‌కి చెప్పడానికి కూడా ఫోన్ సిగ్నల్ ఉండేది కాదు, మా బంధువుల కష్టసుఖాలు తెలిసేవి కాదు. కానీ ఇప్పుడు నేరుగా వారితో మాట్లాడుతున్నాం. మా పిల్లలు కూడా బాగా చదువుకుంటున్నారు. నేరుగా టీచర్స్‌తో మాట్లాడుతున్నాం. గవర్నమెంట్ స్కీమ్స్ గురించి తెలిసేది కాదు. కానీ ఇప్పుడు నేరుగా జగనన్నకు చెబుదాం నెంబర్ 1902 కి కాల్ చేసి మాట్లాడగానే మా సమస్య పరిష్కారం అయింది. గతంలో ఆరోగ్యశ్రీ యాప్, దిశ యాప్ ఎలా ఉపయోగించుకోవాలో తెలియలేదు. ఇప్పుడు మాత్రం అన్నీ వెంటనే తెలిసిపోతున్నాయి. మా సచివాలయంలో సిగ్నల్ లేక ఇబ్బందులు పడేవారు, ఇప్పుడు మీ చొరవ వల్ల ఇంటినుంచే అన్నీ తెలుసుకుంటున్నాం, ఏదైనా మా సచివాలయంలో ఇస్తున్నారు. బ్యాంకులకు కూడా వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దే డబ్బు కూడా తీసుకుంటున్నాం, మాకు సెల్ టవర్ వచ్చిన తర్వాతే నిజంగా సంతోషంగా ఉంది. నిన్నటి కన్నా నేడు, నేటి కన్నా రేపు బావుండాలి, మీరు మళ్లీ వస్తేనే మాకు చాలా బావుంటుంది. మళ్లీ మీరే రావాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

## జగన్ నాయకత్వంలో మారోమారు వైసిపి ప్రభుత్వం

విజయవాడ,జనవరి25 ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీ విజయం కోసం కొన్ని మార్పులు జరుగుతూ ఉంటాయని తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తామని చెప్పారు. విశాఖలోని భీమిలి నుంచి ఈనెల 27వ తేదీన సీఎం జగన్ ఎన్నికల శంఖారావాన్నిపూరిస్తారని తెలిపారు. విజయవాడలోని సింగ్ నగర్‌లో సింగ్ నగర్‌ఎలో గురువారం మ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 175 స్థానాలు గెలవాలనే లక్ష్యంలో భాగంగానే సీట్ల మార్పు జరుగుతుందని తెలిపారు. మల్లాది విష్ణుకు మరింత ఉన్నతమైన బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందే మల్లాది చట్టసభల్లోకి వెళతారన్నారు. మల్లాది విష్ణు సారధ్యంలోనే వెలంపల్లి సెంట్రల్ నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు సజ్జల చంద్రబాబుకు ఆత్రం ఎక్కువ అని విమర్శించారు. ఓడిపోయిన రెండు నెలలకే ఎన్నికలని హడావిడి మొదలు పెట్టాడని దుయ్యబట్టారు. బాబు కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాడని, అన్నిచోట్లా స్లీపర్ సెల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాడని మండిపడ్డారు. విజయవాడను బాబు అభివృద్ధి చేయలేకపోయాడని, జగన్ వచ్చాకే అభివృద్ధి చెందుతోందని చెప్పారు. సీఎం జగన్ పేద ప్రజల పక్షపాతి అని సజ్జల పేర్కొన్నారు. అధికారం అంటే బాధ్యతగా భావించిన నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీలో అందరూ కార్యకర్తలేనన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు గెలవడమే తమ లక్ష్యమని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా.. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేస్తున్నా యన్నారు.. ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన నాయకుడు జగన్ అని తెలిపారు. 'ప్రజలతో సీఎం జగన్ బంధాన్ని ఎవరూ విడదీయలేరు.

## దేశీయ ఉత్పత్తులను ప్రోత్సాహించాలి

**మేకిన్ ఇండియాను సార్థకం చేయాలి**

**స్థానిక వ్యాపారుల వెన్నుతట్టాలి**

న్యూఢిల్లీ,జనవరి25: నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. కరోనా కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. జెండా ఎగుర వేయడమే గాకుండా ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయమిది.

ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొడిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు.

ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది.


## జైభారత్ పార్టీ మేనిఫెస్టో విడుదల

విజయవాడ,జనవరి25 జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నడుస్తున్న జైభారత్ పార్టీ మేనిఫెస్టోను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. విద్యార్థి, ఆటో డ్రైవర్, మహిళలు, రైతు ద్వారా మేనిఫెస్టోను లక్ష్మీనారాయణ అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజు ఓటర్ల దినోత్సవమని.. ఓటు ప్రాధాన్యతను తెలిపే రోజని అన్నారు. అందువల్లే ఈ రోజు జై భారత్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. ఇది ప్రజల్లో నుంచి వచ్చిన మేనిఫెస్టో అన్నారు. కాబట్టే.. ఇది పీపుల్స్ మేనిఫెస్టో అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం తాము పోరాటం సాగిస్తామన్నారు. అన్ని ప్రాంతాలను పరిశీలించి, ప్రజలతో మాట్లాడిన తర్వాత ఈ మేనిఫెస్టో తయారు చేశామన్నారు. అన్నదాత లేకుంటే మనం లేమని... రైతులను ఆదుకోవాలన్నారు. అన్నదాతల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా ఏపీని మార్చాలని లక్ష్మీనారాయణ అన్నారు. స్వామినాథన్ ఉపాధి హామీ కింద ప్రతినెలా రైతులకు ఐదు వేలు అందించనున్నట్లు ప్రకటించారు.
రైతు పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. సామాజిక వర్గాల పేరుతో రైతన్నలను జైభారత్ పార్టీ విడదీయదని స్పష్టం చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి.. వారికి రుణాలు ఇచ్చేలా చేస్తాం. రైతులకు వడ్డీ లేని రుణాలు.. చట్టబద్దంగా రైతు కమిషన్ ఏర్పాటు, విత్తన చట్టం తెస్తామని పదేళ్లుగా కేంద్రం చెబుతున్నా.. దానిని తీసుకు రావడం లేదు. రాష్ట్రస్థాయిలో విత్తన చట్టం తీసుకువచ్చి అమలు చేస్తాం. ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు పదిహేను వేలు.. పదిహేను రోజుల్లో చెల్లించే ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఒక భారీ పరిశ్రమ నెలకొల్పుతాం.
సొంత ప్రాంతాల్లోనే ఉపాధి మార్గాలను చూపిస్తాం. పట్టణ ఉపాధి హామీ పథకం కూడా అమలు చేస్తాం .ఏడాదిలో వంద రోజులు ఉపాధి హామీ కింద పనులు అప్పగిస్తాం. జైభారత్ పార్టీ ప్రతి ఏడాది జనవరి 26న రిపబ్లిక్ రోజున గ్రూపు వన్, గ్రూప్ టూ నోటిపికేషన్, సెప్టెంబర్ లో ఉపాధ్యాయ పోస్టులు, అక్టోబర్ 21 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాంఅర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తాం అని వివరించారు.

## ఇక అన్ని ఆస్పత్రుల్లో క్యాష్‌లెస్.. నేటి నుంచే అమల్లోకి

దిల్లీ: ప్రైవేటు ఆస్పత్రుల్లో ట్రీట్‌మెంట్‌కు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. ఆరోగ్య బీమా తీసుకున్న వారు అన్ని ఆస్పత్రుల్లో 'క్యాష్‌లెస్'సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.గురువారం నుంచే అందుబాటులోకి వచ్చినట్లు 'ది జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్' వెల్లడించింది. జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలతో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఇన్సూరెన్స్ పాలసీ నెట్‌వర్క్ జాబితాలో పేరు లేని హాస్పిటల్‌లోనూ క్యాష్‌లెస్ సదుపాయాన్ని పొందొచ్చు.నెట్‌వర్క్ హాస్పిటల్ జాబితాలో లేని ఆస్పత్రుల్లో క్యాష్‌లెస్ సదుపాయం పొందేందుకు 48 గంటల ముందు ఇన్సూరెన్స్ కంపెనీకి తెలియజేయాలి. అత్యవసర సమయాల్లో అయితే ఆస్పత్రిలో చేరిన 48 గంటల్లోపు సమాచారాన్ని చేరవేయాల్సి ఉంటుంది.



ఇన్సూరెన్స్ పాలసీ షరతులు, నిబంధనల ఆధారంగా క్లెయిం వర్తిస్తుందని కౌన్సిల్ పేర్కొంది
ప్రస్తుతం ఏదైనా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుంటే నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో మాత్రమే క్యాష్‌లెస్‌కు అనుమతి ఉంది. క్యాష్‌లెస్ సదుపాయం లేని చోట ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును జేబులోంచి చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండడం, రిఫండ్ ప్రక్రియ ఆలస్యం కావడంతో కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక నుంచి ఈ సమస్యలు తప్పనున్నాయి. 'క్యాష్‌లెస్' గురించి ఇప్పటికే ఆయా కంపెనీలు కస్టమర్లకు సందేశాలు పంపిస్తున్నాయి. "అన్నిచోట్ల క్యాష్‌లెస్ సదుపాయం కస్టమర్ల జీవితాలను మరింత సులభతరం చేయనుంది. ప్రస్తుతం 63 శాతం మంది క్యాష్‌లెస్ సదుపాయం ఎంచుకుంటుంటే.. మిగిలినవారు రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. రిఫండ్ ప్రక్రియ వల్ల కస్టమర్లు ఆర్థికంగా ఒత్తిడితో పాటు క్లెయిం చేసుకునే విషయంలోనూ అవాంతరాలు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికే తాజా నిర్ణయం తీసుకున్నాం. మోసాలను అరికట్టి కస్టమర్ల విశ్వాసం పొందేందుకు ఇది ఉపకరిస్తుంది" అని కౌన్సిల్ ఎండీ, బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈఓ తపన్ సింఘేల్ తెలిపారు.

## ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

పాడి కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే
జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

హైదరాబాద్,జనవరి25: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ వ్యాఖ్యలపై మండిపడ్డ గవర్నర్.. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ... ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారని.. ఎలక్షన్ కమిషన్ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు. ఓటుశాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఓట్ మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధమని.. డెమొక్రసీ బతకాలి అంటే ఓటు వేయాలని స్పష్టం చేశారు. మంచి అభ్యర్థిని ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని... ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గవర్నర్ కోరారు. ఓటు వేయడం అందరి హక్కు అని గవర్నర్ అన్నారు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. సాధారణ ఎన్నికలను విజయవంతంగా జరిపినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారి హోం ఓటింగ్ మంచి పరిణామమన్నారు. ఓటింగ్ రోజు సెలవు సరదా కోసం కాదని యువత గుర్తించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్లు అనుకోవాలని.. ఓటర్ మార్క్ ప్రౌడ్‌గా ఫీల్ అవ్వాలన్నారు. నేను నోటా ఓటుకు వ్యతిరేకం అని కూడా గవర్నర్ స్పష్టం చేశారు. బరిలో ఉన్న ఎవరో ఒకరిని యువత ఎన్నుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు.

## పోలీసులకు సేవా పతకాలు

న్యూఢిల్లీ,జనవరి25 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు కేంద్ర హోం శాఖ వివిధ పోలీసులు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ పతకాలు అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 753 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలను ప్రకటించింది.
వీరిలో తెలంగాణ నుంచి 20 మందికి పతకాలు దక్కాయి. అందులో రాష్ట్రానికి 6 గ్యాలెంటరీ, 12 ఉత్తమ ప్రతిభ, 2 రాష్ట్రపతి అవార్డులు ఉన్నాయి. సీనియర్ పోలీసు అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, అదనపు డీజీ సౌమ్య మిశ్రాకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు దక్కాయి. అదేవిధంగా రాష్ట్రానికి చెందిన ఐదుగురు కానిస్టేబుళ్లు, ఒక ఏఆర్ ఎస్సై, 12 మంది అధికారులు విశిష్ట సేవ పతకాలు లభించాయి. వీరితోపాటు ఇద్దరు జైళ్ల శాఖ అధికారులు ప్రెసిడెంట్ మెడల్స్ అందుకోనున్నారు. ఇక ఉత్తమ ప్రతిభ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 9 అవార్డులు దక్కాయి.

## సమగ్ర విద్యా సమాచార బుక్‌లెట్

అమరావతి,జనవరి25: ఆంధ్రప్రదేశ్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు యునైటెడ్ నేషన్స్ లక్ష్యాలకు చేరువలో ఉన్నాయని ఐక్యరాజ్య సమితి స్పెషల్ కన్సల్టేటివ్ స్టేటస్ మెంబర్ ఉన్నవ షకిన్ కుమార్ చెప్పారు.
రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు, జగనన్న విదేశీ విద్యాదీవెన పథకంపై షకిన్ కుమార్ రూపొందించిన సమగ్ర సమాచార బుక్‌లెట్‌ను తిరుపతిలో జరిగిన ఇండియా టుడే ఎడ్యుకేషన్ సదస్సులో సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించారు. గత సెప్టెంబర్‌లో పది మంది పేద విద్యార్థులను ఐక్యరాద జ్యసమితికి తీసుకువెళ్లడంపై షకిన్ కుమార్‌ను సీఎం జగన్ అభినందించారు.

శుక్రవారం
26 జనవరి 2024
వార్త

## బాలీవుడ్‌లో అలాంటి పరిస్థితి.. అలిసిపోయా, ఇంకెంత ప్రూవ్ చేసుకోవాలి?


ఎన్ని సినిమాలు చేశామన్నది ముఖ్యం కాదు, ఎంత మంచి సినిమాలు చేశామన్నదే పాయింటు అంటోంది మృణాల్ ఠాకూర్. మొదట్లో సీరియల్స్‌లో నటించిన ఈ బ్యూటీ ఒక్కో మెట్టు ఎక్కుకుంటూ సినిమాల్లోకి వచ్చింది.

సీతారామం సినిమాతో ఈమె దశ తిరిగి స్టార్ హీరోయిన్‌గా రాణిస్తోంది. అయినా తనకు బాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో అవకాశాలు రావడం లేదట!విసిగిపోయా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ.. 'నాకు బాలీవుడ్‌లో రొమాంటిక్ సినిమాలు రావడం లేదు. బహుశా నేనింకా అక్కడంత ఫేమస్ కాలేదేమో! చాలా సినిమా ఆఫర్లు వస్తున్నాయి. కానీ అందులో మంచి ప్రేమకథా చిత్రం ఒక్కటీ లేదు. ఆ తరహా చిత్రాలు చేయాలనుంది. కానీ నేను దర్శకుల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయాను. నన్ను నేను నిరూపించుకునే క్రమంలో అలసిపోయాను. మనమంతా చిన్నప్పటినుంచి ఈ ప్రేమ, రొమాంటిక్ సినిమాలు చూస్తూ పెరిగాం.



## శరవేగంగా బాలయ్య సినిమా చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న బాలయ్య..తన తరువాత సినిమా పవర్ ఫుల్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ ఎన్‌బికె 109 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్నారు. వాల్తేరు వీరయ్యతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. మొదటిసారి బాబీ బాలయ్య ఊరమాస్ కాంబోలో సినిమా రాబోతుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో 'యానిమల్'తో మెప్పించిన బాబీడియోల్ ఇందులో విలన్‌గా నటిస్తున్నాడు. ఇటీవలే తను ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. బాలకృష్ణ, బాబీడియోల్ మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ పోటాపోటీగా ఉండబోతున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ప్రచారం లేకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్న మేకర్స్..రిలీజ్ డేట్ విషయంలోనూ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారట. ఈ సినిమా మొదలు పె÷-టటె ముందు దసరాకి రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఈ సినిమా మే లేదా జూన్ నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమా షూటింగ్



వీలైనంత త్వరగా పూర్తిచేసి జూన్ లో రిలీజ్ చేసేందుకు షూటింగ్ శరవేగంగా జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం రిలీజ్ విషయంపై..త్వరలో మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.




## దేవర సినిమాపై పెరుగుతున్న అంచనాలు

### జాన్వీకి తెలుగులో తొలి సినిమా

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'జనతా గ్యారేజ్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ÷ూజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరికొత్త గెటప్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్ లో కనిపించబోతున్నారట. మాస్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, తారక్ రోల్ కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతు న్నట్లు తెలుస్తోంది. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్ గా నిలవబోతున్నట్లు సమాచారం. అటు త్వరలోనే ఈ మూవీకి సంబంధించి స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ కాబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇటు 'దేవర' సినిమా వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల అవుతుందని అందరూ భావిచారు. కానీ, తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇంకా కంప్లీట్ కాలేదు. రీసెంట్ గా ఈ సినిమాలో విలన్ రోల్ పోషిస్తున్న సైఫ్ అలీ ఖాన్ గాయపడ్డారు. ఆయన పార్ట్ షూటింగ్ పెండింగ్ లోనే ఉంది. అటు ఈ సినిమాకు పాటలు, నేపథ్య సంగీతాన్ని అందించేందుకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవి చందర్ చాలా టైమ్ తీసుకుంటున్నారట. అటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ లోనే జరిగే అవకాశం ఉంది. మొత్తంగా పలు కారణాలతో ఈ సినిమా సమ్మర్ బరి నుంచి తప్పుకోబోతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా గురించి జాన్వీ రీసెంట్ గా కీలక విషయాలు వెల్లడించింది.





## విశాల్ రత్నం మూవీ విడుదలకు సిద్ధం

తమిళ హీరో విశాల్‌కు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. ఆయన సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఇష్టపడతారు. కారణం ఆయన తెలుగు నటుడే కావడం. కాకపోతే.. తమిళ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. అందుకే విశాల్ సినిమా కోసం తెలుగు ఆడియన్స్ కూడా ఎదురుచూస్తూ ఉంటారు. ఆయన హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ రత్నం. మాస్ అండ్ యాక్షన్ చిత్రాల దర్శకుడు హరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ మాస్ కంటెంట్ వస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. రత్నం సినిమా ఏప్రిల్ 26న థియేటర్స్ లోకి రానున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. దీంతో విశాల్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. సమ్మర్ లో విశాల్ మాస్ సంభవం చూడబోతున్నారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమాకు సంబందించిన ప్రమోషన్ పనులు కూడా త్వరలోనే మొదలుకానున్నాయి. వాటిలో భాగంగా.. ముందుగా రత్నం టీజర్ రిలీజ్ చేసి, ఆతరువాత వరుసగా సాంగ్స్ రిలీజ్ చేసి సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక విశాల్ నుండి వచ్చిన గత చిత్ర మార్క్ ఆంటోనీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది.

## శేఖర్ కమ్ముల సినిమాలో నాగార్జు


చంచల్‌గూడలో షూటింగ్ ప్రారంభం



అక్కినేని నాగార్జున నటించిన 'నా సామి రంగ' సినిమా సంక్రాంతికి విడుదలైంది. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని ఈ సినిమాకి దర్శకుడు, ఇది అతనికి మొదటి సినిమా. ఇందులో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ లు కూడా ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఘన విజయం సాధించటంతో, ఈ చిత్ర దర్శకుడి విజయ్ బిన్నిని కొరియోగ్రాఫర్స్, డాన్సర్స్ సంఘం సన్మానం చేసింది. నాగార్జున ఈ సినిమా విజయం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తన తదుపరి సినిమా షూటింగ్ కూడా మొదలెట్టేసానని చెపుతున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో ఒక సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ అప్పుడే మొదలైంది, నాగార్జున మీద కొన్ని ప్రధాన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా కోసమని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను హైదరాబాదు చంచల్ గూడా జైలులో చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా షూటింగ్ రెండు రోజుల నుండి చంచల్ గూడా జైలులో అవుతోందని, ఇంకా ఒకటి రెండు రోజులు అక్కడే జరుగుతుందని కూడా తెలుస్తోంది.

ఈ సినిమాలో నాగార్జున ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు,

## ప్రశాంత్ వర్మ తదుపరి సినిమా అధీర




ప్రశాంత్ వర్మ.. ఇప్పుడిది పేరు కాదు ఒక బ్రాండ్. తీసింది నాలుగు సినిమాలు మాత్రమే. కానీ, ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యకమైన గుర్తింపును తెచ్చుకున్నాడు ఈ దర్శకుడు. ఇటీవల ఈ దర్శకుడి నుండి వచ్చిన మూవీ హనుమాన్. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుని బ్యాక్డ్రాప్ లో వచ్చిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 13 రోజుల్లోనే ఏకంగా రూ.230 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పటికే సూపర్ కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతోంది. దీంతో ప్రశాంత్ వర్మ నుండి వస్తున్న తదుపరి సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు.. హనుమాన్ తరువాత ప్రశాంత్ ఎలాంటి సినిమా చేస్తున్నాడు? మళ్ళీ సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే వస్తున్నాడా? అలా అయితే ఈసారి వస్తున్న సూపర్ హీరో ఎవరు? ఆ సినిమాలో హీరోగా ఎవరు చేస్తున్నారు? అంటూ తెగ సర్చింగ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు.. ప్రశాంత్ వర్మ తరువాత సినిమాను కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే తీయబోతున్నారట. ఆల్రెడీ ఈ సినిమాకు సంబందించిన అధికారిక ప్రకటన చాలా రోజుల కృతమే వచ్చింది. ఇంట్రో వీడియో కూడా రిలీజ్ అయ్యింది. ఆ సినిమానే అధీర. ఈ సినిమాతో ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కొడుకు కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతున్నారు. అధీర సినిమా కోసం లైట్‌ను సూపర్ హీరో పవర్ గా తీసుకోనున్నారు ప్రశాంత్ వర్మ. తనకున్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఎం చేశాడు అనేది అధీర కథ. ఈ సినిమాకు సంబందించిన ఇప్పటికే షూటింగ్ మెదలైందని ప్రశాంత్ చెప్పారు. ఇక అధీర కి సంబంధించిన ఇంట్రో వీడియో చేశాక..ఈ సినిమా కూడా హనుమాన్ రేంజ్ లో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా 2024 ఇయర్ ఎండింగ్ లో వచ్చే అవకాశం ఉంది. మరి మాములు బ్జడెట్ తోనే హనుమాన్ లాంటి గొప్ప సినిమా తీసిన ప్రశాంత్.. ఇప్పుడు ఏ రేంజ్ సినిమా తీస్తాడో అని ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.